ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 04.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశపు మొట్టమొదటి జియోసింక్రోనస్ కక్ష్య ఇమేజింగ్ ఉపగ్రహాన్ని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి ఈ తెల్లవారుజామున విజయవంతంగా ప్రయోగించారు.
2. ఆటోమొబైల్ పరిశ్రమను స్థానికంగా మరింత పటిష్టం చేయాలని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు.
3. దేశవ్యాప్తంగా ఈరోజు కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు.
4. మధ్యప్రదేశ్‌లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది.

------------------------

**ISRO -SATELLITE**

భారతదేశపు మొట్టమొదటి జియోసింక్రోనస్ కక్ష్య ఇమేజింగ్ ఉపగ్రహాన్ని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి GSLV రాకెట్ ద్వారా ఈ తెల్లవారుజామున 2 గంటల 55 నిమిషాలకు విజయవంతంగా ప్రయోగించారు. అత్యాధునిక భూ పరిశీలన అంతరిక్ష నౌక EOS-05 ఉపగ్రహాన్ని సబ్-జియోసింక్రోనస్ కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టినట్లు ఇస్రో తెలిపింది. ఈ ఇమేజింగ్ ఉపగ్రహం వ్యవసాయం, విపత్తు నిర్వహణ వంటి రంగాలలో దేశానికి సహాయపడుతుంది. భారతదేశపు భూ పరిశీలన సామర్థ్యాలను, సేవలందించడంలో ఉపకరిస్తోందని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ తెలిపారు.

**NSD**

--------------------------

**MORN. GOYAL- AUTOMOTIVE INDUSTRY**

ఆటోమొబైల్ పరిశ్రమను స్థానికంగా మరింత పటిష్టం చేయాలని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు.  న్యూఢిల్లీలో నిన్న జరిగిన 66వ సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరర్స్ - SIAM వార్షిక సదస్సునుద్దేశించి ప్రసంగిస్తూ మంత్రి... ఆటో మొబైల్ ఎగుమతులను విస్తరించాలని, ప్రపంచ మార్కెట్లకు సేవ చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో విస్తరిస్తున్న వాణిజ్య భాగస్వామ్యాలు, పెరుగుతున్న దేశీయ మార్కెట్, తయారీ రంగంలో ప్రపంచ మార్పుల నుండి ఎదురవుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పరిశ్రమను కోరారు. రాబోయే సంవత్సరాల్లో దేశాభివృద్ధిలో ఆటోమోటివ్ రంగం అత్యంత కీలకంగా నిలుస్తుందని గోయల్ పేర్కొన్నారు.

**NSD**

--------------------------

**BRICS- CHIEF JUSTICE FORUM**

భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యూఢిల్లీలో ఈరోజు నుండి 'బ్రిక్స్ చీఫ్ జస్టిస్‌ల ఫోరం' సమావేశాన్ని నిర్వహిస్తుంది. బ్రిక్స్ కూటమి సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాలకు చెందిన ప్రధాన న్యాయమూర్తులు, సుప్రీంకోర్టు అధ్యక్షులు, సీనియర్ న్యాయవాదులు ఈ ఫోరమ్‌లో పాల్గొంటారు. సమన్యాయం, అంతర్జాతీయ వివాదాల పరిష్కారం, సాంకేతికత వినియోగం, సుస్థిరాభివృద్ధి వంటి సమకాలీన అంశాలపై న్యాయవ్యవస్థల మధ్య సమగ్ర చర్చలు, అభిప్రాయాల మార్పిడికి ఈ ఫోరం ఒక వేదికగా నిలుస్తుంది. ప్రారంభ రోజున భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ - రష్యా, చైనా, ఈజిప్ట్, ఇండోనేషియా, యుఏఈ, బెలారస్, కజకిస్థాన్, దక్షిణాఫ్రికా, ఇరాన్, ఉజ్బెకిస్థాన్ దేశాల న్యాయాధిపతులతో సమావేశమవుతారు.

**NSD**

--------------------------

**NASHA MUKT PLEDGE**

నషా ముక్త భారత్ అభియాన్ 6వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెలలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జాతీయ సామూహిక ప్రతిజ్ఞ నిర్వహిస్తారు. భౌతిక, ఆన్‌లైన్ భాగస్వామ్యం ద్వారా 10 కోట్లకు పైగా పౌరులను సమీకరించడం ఈ ప్రతిజ్ఞ ముఖ్య ఉద్దేశం. మత్తుపదార్థాల బారిన

పడిన బాధితులను ఆదుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలనే ఉద్దేశంతో ఈ ప్రతిజ్ఞ ఒక వేదికగా నిలుస్తుంది. సామాజికన్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ సందీప్ రెవాజీ రాథోడ్, ఈ ప్రణాళికపై చర్చించడానికి నిన్న న్యూఢిల్లీలో రెండు ఉన్నత స్థాయి సమన్వయ సమావేశాలను నిర్వహించారు.

**NSD**

**--------------------------**

**SONOWAL-TERI REVIEW**

గ్రీన్ షిప్పింగ్ వైపు ప్రపంచం మారుతున్న తరుణంలో భారత్ ముందు వరుసలో ఉంటుందని కేంద్ర షిప్పింగ్, జలమర్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు. గురుగ్రామ్‌లోని ది ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ గ్వాల్ పహారీ క్యాంపస్‌ను మంత్రి సందర్శించి, అనేక హరిత నౌకాయాన కార్యక్రమాలను సమీక్షించారు. ప్రతిపాదిత గ్రీన్ షిప్పింగ్ కారిడార్లు, ప్రత్యామ్నాయ ఇంధనాల కోసం పోర్టుల సన్నద్ధతను ఆయన పరిశీలించారు. భవిష్యత్తులో అవసరమయ్యే ఇంధనాల కోసం దేశంలోని పోర్టులు సిద్ధం కావాలని, ఆ లక్ష్యాన్ని వేగంగా చేరుకోవడంలో టెరీ వంటి సంస్థలు కీలక భాగస్వాములుగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

**NSD**

**--------------------------**

**JANMASHTAMI**

దేశవ్యాప్తంగా ఈరోజు కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఉపవాసాలు ఆచరించి, ప్రత్యేక పూజలు చేసి, ఆలయాలను దర్శించుకుంటున్నారు. శ్రీకృష్ణునికి ఇష్టమైన మిఠాయిలు, ఇతర వంటకాలను తయారు చేసి స్వామివారికి నైవేద్యంగా సమర్పిస్తున్నారు. గోకులం, బృందావనంలో ఆయన బాల్యానికి సంబంధించిన ఘట్టాలను ప్రతిబింబించే దృశ్యాలతో ఆలయాలు, ఇళ్లను అందంగా అలంకరించారు.శ్రీకృష్ణుని నగరమైన మధురా బృందావనంలో ఈరోజు రాత్రి జరిగే వేడుకల కోసం సర్వాంగ సుందరంగా అలంకరించారని మా ప్రతినిధి తెలియజేశారు. ఈరోజు మధురలో జరిగే జన్మాష్టమి వేడుకల్లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొంటారు.. దేశ విదేశాల

నుండి తరలివస్తున్న భారీ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నగరంలో విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుని జీవితం, బోధనలు భారతదేశ సాంస్కృతిక, తాత్విక వారసత్వానికి కొత్త జీవాన్ని ఇస్తాయని పేర్కొన్నారు.

**NSD**

**-------------------------**

**ADD JAISHANKAR-UKRAINE MINISTER MEET**

ఉక్రెయిన్ సంక్షోభం చర్చలు దౌత్యం ద్వారా మాత్రమే పరిష్కరించబడుతుందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పేర్కొన్నారు. కీవ్‌లో ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రి సిబిహాతో సమావేశం అనంతరం జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన... ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో 140 కోట్ల మంది భారతీయులకు ఇంధనాన్ని భద్రపరచడంలో ఎదురవుతున్న సవాళ్లను వివరించారు. ఉక్రెయిన్‌లో సంఘర్షణ కొనసాగుతున్నప్పటికీ భారత్ - రష్యా నుండి చమురు కొనుగోలును కొనసాగించింది.

**NSD**

**-------------------------**

**IMD WEATHER**

మధ్యప్రదేశ్‌లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్ వార్నింగ్ జారీ చేసింది. అలాగే హర్యానా, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో జమ్ము-కశ్మీర్, కర్ణాటక, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, అండమాన్ నికోబార్ దీవులలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, విదర్భ, ఛత్తీస్‌గఢ్‌లలో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని తెలిపింది.

**NSD**

**-------------------------**

**BADMINTON**

షెంజెన్‌లో జరుగుతున్న చైనా మాస్టర్స్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఈరోజు పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో భారత్ కు చెందిన కిదాంబి శ్రీకాంత్ హాంకాంగ్‌కు చెందిన లీ చుక్ తో తలపడుతారు. భారతదేశపు టాప్ పురుషుల డబల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించారు. మహిళల సింగిల్స్‌లో తన్వీ శర్మ రౌండ్ ఆఫ్ 16లో జపాన్‌కు చెందిన టోమోకా మియాజాకి చేతిలో మూడు గేమ్‌ల పోరులో ఓడిపోయి టోర్నమెంట్ నుండి నిష్క్రమించారు.

**NSD**

**-------------------------**

**JOSHI-EDU MEET**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఉన్నత విద్యా శాఖ సీనియర్ అధికారులతో కలిసి 'భారత్ ఇన్నోవేట్స్' పథకానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. దేశంలో పరిశోధన, అభివృద్ధి ఆధారిత దీర్ఘకాలిక పరిశోధనాత్మక ఆవిష్కరణల వ్యవస్థను ప్రపంచ వేదికపై చాటిచెప్పడం, భాగస్వామ్యాల కోసం మరిన్ని అవకాశాలను సృష్టించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

**-------------------------**

**RAJNATH - RAKSHA DOCUMENT**

కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ న్యూఢిల్లీలో రక్షణ రంగ దౌత్యానికి సంబంధించిన రక్ష పత్రాన్ని ఆవిష్కరించారు. రాబోయే పదేళ్లలో అంతర్జాతీయ రక్షణ భాగస్వామ్యాల కోసం భారతవ్యూహాత్మక ప్రణాళిక, దృక్పథాన్ని ఈ సమగ్ర పత్రం వివరిస్తుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**-------------------------**

**TRIPTI M 04.09.2026**

**MORN. GOYAL- AUTOMOTIVE INDUSTRY**

Commerce and Industry Minister Piyush Goyal has called upon the automotive industry to deepen localisation, expand exports and prepare to serve global markets. The Minister was addressing the 66th Society of Indian Automobile Manufactures-SIAM Annual Convention in New Delhi yesterday. He urged the industry to seize the opportunities emerging from India's expanding trade partnerships, growing domestic market and global shifts in manufacturing. Mr Goyal said the automotive sector would be one of the most important drivers of India's growth story in the years to come. He said the industry had demonstrated strong growth and that rising incomes and aspirations offered considerable scope for this growth to continue.

**Byte- Piyush Goyal**

The Commerce and Industry Minister said the AI will help the automotive industry become more efficient, competitive and customer-friendly. He added that the government is ready to support industry with critical minerals, technology, plug-and-play infrastructure and industrial parks.

**Byte- Piyush Goyal**

**<><> CB/AMAN/05**

**S N DAS 04.09.2026**

**ISRO -SATELLITE**

India's first imaging satellite in geosynchronous orbit was successfully launched by a GSLV rocket from the Satish Dhawan Space Centre at Sriharikota in the wee hours today. ISRO said that the state-of-the art Earth observation spacecraft EOS-05 successfully placed into sub-geosynchronous orbit about 18 minutes after it lifted off from the spaceport. After the completion of a smooth 27-hour countdown, the GSLV-F17 rocket, with a 2,367 kg payload mass, began its ascent on dot at 2.55 AM from the second launch pad at Satish Dhawan Space Centre. The imaging satellite will provide real-time imagery and help the nation in areas including agriculture, and disaster management. ISRO Chairman V. Narayanan said the mission will further strengthen India’s Earth observation capabilities and improve the delivery of Earth observation services. **<><>PTI/0330 HRS**

**S N DAS NP-I 03.09.2026**

**SONOWAL-TERI REVIEW**

Union Minister of Ports, Shipping and Waterways Sarbananda Sonowal today said that India will be among the front runners in the global shift to green shipping. The Minister today visited The Energy and Resources Institute's (TERI) Gwal Pahari campus in Gurugram and reviewed a series of green shipping initiatives. He reviewed the proposed green shipping corridors and port readiness for alternative fuels. Mr Sonowal said that green shipping is not a choice anymore, it is the direction the world is moving in. He said, India's ports must become ready for the fuels of tomorrow, and institutions like TERI are critical partners in getting there faster.

**S/B-SARBANANDA SONOWAL**

**<><>RISHU/AMAN/2225 HRS**

**BS EP-I 03.09.2026**

**EVE IMD WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange warning predicting heavy to very heavy rainfall over Madhya Pradesh tomorrow. Heavy rainfall is also expected over Haryana, Chandigarh, Himachal Pradesh, Uttarakhand, Western Uttar Pradesh, Bihar, Jharkhand and parts of north-eastern part tomorrow.

The Met Department predicted thunderstorm accompanied by lightning and gusty winds over Jammu-Kashmir, Karnataka, Rajasthan, Sub Himalayan West Bengal, and Andaman and Nicobar Islands during the next two days. Similar weather conditions are expected over Andhra Pradesh, Telangana, Madhya Maharashtra, Vidarbha, and Chhattisgarh tomorrow.

IMD forecast a generally cloudy sky with one or two spells of light rainfall at many places of Delhi tomorrow. While moderate rain accompanied by thunderstorm and lightning is expected at a few places of the National Capital. According to the Weather Agency, the maximum temperature in Delhi will be around 31 to 33 degrees Celsius and the minimum temperature will hover around 25 to 27 degrees Celsius tomorrow.

**<><>SAMARTH/1933 HRS**

**TRIPTI MP-II**

**04.09.2026**

**BADMINTON**

In badminton, India’s ace shuttler Kidambi Srikanth will take on Hong Kong’s Lee Cheuk Yiu in the Men’s Singles Quarterfinals at the China Masters Super 750 in Shenzhen today. Srikanth defeated world No. 9 Victor Lai of Canada, 21-18, 21-19 yesterday.

India’s top Men’s Doubles pair of Satwiksairaj Rankireddy and Chirag Shetty progressed to the quarterfinals. They overcame a mid-match wobble to beat French brothers Christo and Toma Junior Popov 21-15 22-24 21-9.

However in Women's Singles, teenager Tanvi Sharma bowed out in the Round of 16 after a three-game loss to Japan’s Tomoka Miyazak. Dhruv Kapila and Tanisha Crasto were also eliminated from Mixed Doubles.

**<><>CB/ VISHAL/0603**

**TRIPTI MP I**

**04.09.2026**

**NASHA MUKT PLEDGE**

The National Mass Pledge Against Drug Abuse will be held this month to mark the 6th anniversary of the Nasha Mukt Bharat Abhiyaan. The pledge aims to mobilise over 10 crore citizens through both physical and online participation. Joint Secretary (Drug Prevention) in the Ministry of Social Justice and Empowerment, Dr. Sandeep Rewaji Rathod held two high-level coordination meetings in New Delhi yesterday to discuss the plan. The meeting also focused on the comprehensive strategy to ensure the participation of the target number of citizens in nationwide pledge through physical and online mode in line with the objectives of Nasha Mukt Bharat Abhiyaan.

The Pledge is an initiative to volunteer for reaching out to the victims of substance abuse. It aims to encourage responsible behaviour to instil a sense of responsibility among people to stay away from drugs, to promote and foster a sense of Unity and Commitment for encouraging stakeholders to work together towards a common goal.

**<<>> CB/RISHU/AMAN/0556**

**TRIPTI MP I**

**04.09.2026**

**JANMASHTAMI**

The festival of Janmashtami, marking the birth of Lord Krishna is being observed across the country with religious fervour today. On the occasion, devotees observe fast, perform ceremonies and visit temples. Sweets and other foods associated with Krishna are prepared and offered to Lord Krishna. Devotional songs and chanting is performed through the day and often late into the night. Temples and homes have been decorated with scenes depicting episodes from Krishna's life, such as his childhood in Gokul and Vrindavan. Our Uttar Pradesh Correspondent reports, the city of Lord Krishna Mathura Vrindavan is decked up for the grand celebration tonight. Chief Minister Yogi Adityanath will take part in Janmashtami celebrations in Mathura today. In view of the huge crowd of devotees coming from across the country and abroad, extensive security arrangements have been made in the city.

President Droupadi Murmu has extended greetings to citizens on Janmashtami. In her message, the President said the life and teachings of Lord Krishna breathe new life into India's cultural and philosophical heritage. She said Lord Krishna's teachings, embodied in the Shrimad Bhagavad Gita, remain an eternal source of inspiration for humanity to make prudent decisions during difficult times and remain steadfast in moral values. The President said Janmashtami inspires everyone to uphold the spirit of harmony and devotion to duty and service.

Lok Sabha Speaker Om Birla also extended greetings to the people on Janmashtami. He said devotion and love for Lord Shri Krishna are boundless among his countless devotees in India and across the world. Mr. Birla said the profound wisdom of the Bhagavad Gita offers timeless guidance on duty, ethics, justice, wisdom, courage and balance in life.

**<<>> CB/ NET/ 0546**

**BS EP-1 03.09.2026**

**ADD JAISHANKAR-UKRAINE MINISTER MEET**

External Affairs Minister Dr. S Jaishankar today said that the Ukraine

conflict can be resolved by dialogue and diplomacy and not through decisions of nations to buy or not buy oil, minerals or alumina. Addressing a joint press conference with Ukrainian Foreign Minister Andrii Sybiha following their meeting in Kyiv, Mr Jaishankar emphasised on the challenges of securing energy for 140 crore Indian during the current situation in the world. Mr. Jaishankar said that India respects Ukraine's perspective on India buying Russian energy and expects others to respect New Delhi's position.

India has continued to buy Russian oil despite the conflict in Ukraine and maintained that its decision is based on securing energy for people.

**<<<>>> SANJIO/IANS/2049**

**BRICS- CHIEF JUSTICE FORUM**

The Supreme Court of India will host the BRICS Chief Justices' Forum in New Delhi from tomorrow. The forum will bring together Chief Justices, Presidents of Supreme Courts and senior judicial leaders from BRICS Member States and Partner Countries. The Forum will provide a platform for dialogue among the participating judiciaries and for exchange of views on contemporary issues relating to justice delivery, international dispute resolution, technology and sustainable development. Chief Justice of India Surya Kant will hold a series of bilateral meetings with heads of judicial delegations on the opening day. He will meet judicial leaders from Russia, China, Egypt, Indonesia, the UAE, Belarus, Kazakhstan, South Africa, Iran and Uzbekistan. The bilateral meetings will provide an opportunity for direct interaction and exchange of views on matters of mutual judicial interest and will further strengthen engagement among the participating judiciaries.

**RAJNATH - RAKSHA DOCUMENT**

Defence Minister Rajnath Singh today released the 'RAKSHA' document on Defence Diplomacy in New Delhi. In a statement, the Defence Ministry has said that the comprehensive document outlines India's strategic roadmap and vision for global defence partnerships over the next ten years. The Ministry said that the document marks a shift towards more proactive strategic engagement, aligning national security

objectives with proactive global cooperation, fostering long-term stability and mutual growth. The strategic framework focuses on four key pillars. These include strengthening bilateral and multilateral security cooperation, enhancing capacity building through joint military exercises, training programmes and sharing of best practices with friendly nations, promoting indigenous defence exports under the Make in India initiative, and strengthening maritime security. Defence diplomacy is a key pillar of India's foreign policy. The 'RAKSHA' framework provides an actionable vision for the next decade, ensuring that India remains an anchor of peace, stability, and rule-based order in an evolving global landscape.

## JOSHI-EDU MEET

Education Minister Pralhad Joshi today discussed key aspects of Bharat Innovates with the senior officials of Department of Higher Education. In a social media post, Mr Joshi said that the initiative is aimed at showcasing country's research and development-driven deep-tech innovation ecosystem on the global stage and creating greater avenues for collaboration. The Minister said that the initiative is in line with Prime Minister Narendra Modi's vision of positioning Bharat as a global hub for innovation in education ecosystem.